TIMES OF VARTHA (03-07-2025)1_times of varha main (13-2).qxd 7/3/2025 6:47 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 03 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 342 పేజీలు 08 వెల : 6/-




## 14నుంచి కొత్త రేషన్‌కార్డులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఈ నెల 14న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రా రంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉ త్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా, తుంగ తుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేం ద్రంలో ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. నల్లగొండ కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడు తూ..అర్హులైన లబ్ధిదారుల ధరఖాస్తుల న్నింటినీ ఈ నెల 13 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ తెల్లరేషన్ కార్డుల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేస్తోందని అన్నారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన పేదలకు తెల్లరేషన్ కార్డుల మంజూరు ఉంటుందని భరోసా ఇచ్చారు. 2014లో తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి 89.73 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉండగా పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేవలం 49 వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశారని అదీ కూడా ఉప ఎన్నికలు వచ్చినప్పుడు లబ్ధి పొందేందుకు మాత్రమే చేశారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం లక్షలాది మంది అర్హులైన నిరుపేదలకు కొత్త తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయలేక పోయిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వేసిన చారిత్రకపు అడుగు తెల్ల రేషన్ కార్డుల మంజూరు అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబి య్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుం దన్నారు. రాష్ట్ర జనాభాలో 3.10 కోట్ల మందికి అంటే 84 శాతానికి సన్న బియ్యం చేరుతున్నాయని అన్నారు.సాలీనా సన్నబియ్యంపై తమ ప్రభుత్వం రూ.13 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ అంశంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని హితవు పలికారు. ఎస్ఎల్‌బిసి పనులను పునః ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జైవీర్ రెడ్డి, బాలు నాయక్, వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, ఆయా జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, నందలాల్ తేజస్ పవర్, తదితరులు పాల్గొన్నారు.

## పది పాసైన ప్రతి విద్యార్థి
# ఇంటర్ పూర్తి చేయాలి

**9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి**

**కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి**

**యంగ్ ఇండియా గురుకులాల ప్రగతిపై నివేదిక ఇవ్వండి**

**విద్యాశాఖ సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పదోతరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందనీ, ఇంటర్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గి పోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖపై హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలక మైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గ దర్శకత్వం లభించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయ పడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9 నుంచి 12వ తరగతి వరకు ఉంటుందనీ, అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ఇంటర్మీడియట్ వేరుగా, 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్య యనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పనిచేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సల హాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిం చారు. ఇంట ర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభ లోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంటర్మీడి యట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరు పైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా గురు కుల విద్యాసంస్థల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణ లో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలనీ, నిర్మాణా ల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదికను సమర్పిం చాలని సీఎం అధికా రులను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా గురుకుల పాఠశాలల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తైనం దున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వీర నారి చాకలి ఐల మ్మ మహిళా విశ్వ విద్యాల యం నిర్మాణ నమూనాను

7లో..

## ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెస్ నేతల దోపిడీ

**రైతన్నల ఇండ్ల స్థలాలూ వదల్లేదు: కేటీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెస్ నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల్లా వాలి దోచుకుంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలోతొక్కిన ముఖ్యమంత్రి.. తమపార్టీ నేతలతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్‌నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దుచేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామన్న హామీ ఏమైంది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు నష్టపరిహారంగా దక్కాల్సినదాన్ని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీశారు.

## మేడారం మహాజాతర తేదీలు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026 మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా, 28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం అనంతరం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజాతరను నిర్వహిస్తుం టారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.



# అసెంబ్లీలో చర్చకు సిద్ధం..

**సీఎం రేవంత్‌రెడ్డివన్నీ అబద్ధాలే**

**బనకచర్లపై చంద్రబాబుతో చీకటి ఒప్పందం**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గురుదక్షిణ చెల్లించుకుంటూ తెలంగాణ నీటి హక్కులకు మరణ శాసనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అసెంబ్లీలో చర్చించేందుకు ఎప్పుడైనా సిద్ధమని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారనీ, బనకచర్లపై కేంద్రానికి చంద్రబాబు రాసిన లేఖలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి బనకచర్లపై చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా చంద్రబాబుకు మద్దతు తెలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి కుట్రలు తెలియగానే బీఆర్ఎస్ నిలదీసిందని గుర్తుచేశారు. అపెక్స్‌లో బనకచర్ల లేకున్నా ..ఉందని సీఎం అబద్ధాలాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ కృష్ణా నీటిలో వాటా కోసం కూడా పోరాడారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 10 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చి, పాలమూరు ప్రాజెక్టుకు రూ.28 వేల కోట్లు ఖర్చు చేసి, నాలుగు రిజర్వాయర్లు పూర్తి చేసినట్టు గుర్తుచేశారు. తాత్కాలిక ఒప్పందం ప్రకారం కూడా నీళ్లు వాడని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. అసెంబ్లీ పెడితే మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నాననీ, అయితే మైక్ కట్ చేయొద్దని షరతు విధించారు. తెలంగాణకు అన్యాయం చేయొద్దనీ, నిజాయితీగా పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# మా యూరియా కోటా మాకివ్వండి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రైతుల హితం కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించి న నెలవారీ యూరియా కోటలను వెంటనే వి డుదల చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు కేంద్రానికి విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు బుధవారం కేంద్ర మంత్రులు ప్రకాశ్ నడా, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల కు మంత్రి తుమ్మల వేర్వేరుగా లేఖలు రాశా రు. రాష్ట్రంలో యూరియ లోటు కారణంగా రైతులు రానున్న రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆలేఖలో స్పష్టం చే శారు. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని మంత్రి తు మ్మల గుర్తుచేశారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వ హిస్తున్న కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు యూరియా కోటా విషయంలో చొరవచూపాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఖరీఫ్- 2025 సాగు మొదలై పంటల సాగు ఊపందుకుంటున్న సమయంలో యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న అలసత్వం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో రైతులకు అవసరమయ్యే డిమాండ్ మేరకు యూరియా ఎరువుల సరఫరాలో నెలవారి లోటు ఉందని వెల్లడించారు.

**తొలిత్రైమాసికం నుంచే లోటు**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రాష్ట్రానికి కేటాయించిన యూరియా మొత్తం ఐదు లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటి వరకు కేవలం 3.06 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయిందని మంత్రి తుమ్మల లేఖల్లో పేర్కొన్నారు. దీని ఫలితంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిందని తెలిపారు. ఏప్రిల్ నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా 1.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందిందని, అదేవిధంగా మే నెలకు సంబంధించి 1.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా 0.88 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందిందన్నారు. జూన్ నెలకు సంబంధించి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా అందులో కేవలం 0.96 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రాష్ట్రానికి అందిందని వ్యవసాయశాఖ మంత్రి

మిగతా 5లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఈరోజు ,లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా తొర్రూర్ లోని శివాలయంలో నూతన కార్యవర్గ సభ్యులు పూజలు నిర్వహించి ప్రతిరోజు ఆ ఈశ్వరుని పూజ కోసం సంవత్సరానికి సరిపోను పూజా సామాగ్రిని అందించడం జరిగింది. అదేవిధంగా పూజారిని నూతన వస్త్రాలతో సత్కరించడం జరిగింది. ఈరోజు జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా తొర్రూర్ పట్టణంలో ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ప్రముఖ వైద్యులను సత్కరించడం జరిగింది మొదటగా డాక్టర్ ఉపేందర్ గారిని అదేవిధంగా లయన్ డాక్టర్ పి కిరణ్ కుమార్ గారిని అదేవిధంగా డాక్టర్ అలువాల విజయ్ కుమార్ గారిని అదేవిధంగా డాక్టర్ కార్తీక్ మరియు మిథాలీ ముఖర్జీ దంపతులను మరియు తొర్రూర్ లో నూతనంగా విచ్చేసిన ఎండి ఫిజీషియన్ డాక్టర్ సురేష్ నాయక్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి సీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ కోశాధికారి తోట రమేష్ పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మరియు రాయిపెల్లి యాకయ్య అదేవిధంగా పూర్వ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇస్లావత్ బిచ్చ నాయక్ జ్ఞాపకార్ధంగా అంగన్వాడి విద్యార్థులకు, వృద్ధులకు వస్తువుల పంపిణీ

**మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక రెడ్డి చేతులు మీదుగా పంపిణీ**

**తన తండ్రి పేరు మీద పంపిణీ చేయడంపై ఇస్లావత్ కోటి నాయక్ నీ అభినందించిన ఎస్సై దీపికా రెడ్డి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ మండలంలోని బలరాం తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా తన కుమారుడు ఇస్లావత్ కోటి నాయక్ మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికా రెడ్డి చేతుల మీదుగా అంగన్వాడి విద్యార్థులకు, ప్లేట్లు, గ్లాసులు, కటోర తో పాటు వృద్ధులకు చేతి కర్రల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై దీపికా రెడ్డి మాట్లాడుతూ. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదని, ఇలాంటి కార్య క్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని సూచించారు,కూటికి ఎస్సై అభినందనలు తెలిపారు.కోటి మాట్లాడుతూ.గతంలో చాలా సేవ కార్యక్రమాలు నిర్వహించాలని,భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందేందుకు ముందు ఉంటానని అన్నారు. కార్యక్రమంలో లాకావత్ వీరన్న, బానోతు వీరన్న, పెద్దపులి వెంకన్న, హరిలాల్, రామచందర్, సురేష్, గణేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే 28వ వార్షికోత్సవం విజయవంతం చేయండి

**ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఫంక్షన్ హాల్ లో జరుగు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) 28వ వార్షికోత్సవను జయప్రదం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బోడ లక్ష్మణ్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించి 28 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సభను ఏర్పాటు చేసినట్లు, నాటి నుండి నేటి వరకు సంఘం చేసిన కార్యక్రమాలను మననం చేసుకొని, భవిష్యత్ కార్య క్రమాలకు రేపుదిద్దుటకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, ప్రజా కవి జయరాజ్ ,కోటియా నాయక్, హరి నాయక్, మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, కున్సోత్ దేవేందర్, మూడ్ రవి నాయక్, అజ్మీర వెంకన్న, బోడ చందూలాల్, భూక్య రమేష్, బానోత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన హెూం గార్డ్ కుటుంబ సభ్యులకు చేయూత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి రామగుండం సబ్ యూనిట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్- 275 మాతంగి రమేష్, భార్య భార్గవి కి తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ ఆర్ఐ వామన మూర్తి పాల్గొన్నారు.

# కాళేశ్వరం జోన్ స్థాయి స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్




**నైపుణ్యం,సామర్థ్యం,ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్**

**నేరా దర్యాప్తు లో మరింత శాస్త్రీయత**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు 'పోలీసు డ్యూటీ మీట్' నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా అవ గాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించారు. బుధవారం కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులు సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 'యాంటి సబాటేజ్ చెక్' ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 'కంప్యూటర్ అవేర్నెస్ కాంపి టీషన్ ఈవెంట్' కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 'డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్' ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్,నార్కోటిక్స్, సెర్చ్ పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేస్తామని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మెరుగు దలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రా, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాలేశ్వరం జోన్ తరపున రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ తో 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. మందమర్రి ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియూసీ సెంట్రల్ కార్యదర్శి కంపల్లి సమ్మయ్య, సీఐటీయూ సెక్రెటరీ నాగరాజు గోపాల్, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఐ ఎఫ్ టి యు రాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని పోరాటాల ద్వారా 44 కార్మిక చట్టాలను సాధించుకున్నాం, ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ 4 కోడ్ లుగా విభజించి కార్మిక చట్టాలు,కార్మిక సంఘాలు,వేతన కమిటీలు లేకుండా చేయాలని కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను మన సింగరేణిలో సంఘటిత అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్ సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని జేఏసీ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా నాయకులు,ఏఐటీయూసీ శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాదుని సుదర్శనం, సీవీ రమణ, పెద్దపెల్లి బానయ్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు, ఐఎన్టియూసీ నాయకులు శంకర్ రావు,మిట్ట సూర్యనారాయణ, దార బిక్షపతి, పానుగంటి వెంకటస్వామి, సీఐటీయూ రామగిరి రామస్వామి, ఐలయ్య, టీబీజీకేఎస్ వీరారెడ్డి, తిరుపతి, ఏరియా గనుల పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్యకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మందమర్రి డివిజన్ కాసిపేట ఇంక్లైన్ గని మేనేజర్ గా పని చేసి, మందమర్రి డివిజన్ రక్షణ అధికారిగా పదోన్నతితో వెళుతున్న భూశంకరయ్య ను బుధవారం గని ఆవరణంలో గని అధికారులు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, టిబిజికేఎస్, సిఐటియు, ఎస్సి, ఎస్టీ అసోషియేషన్, వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఏ సందర్భంగా నూతనంగా మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ మాట్లాడుతూ, భూశంకరయ్య ఎంతో కష్టపడి, అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగిన నేర్పు ఉన్నవారి, ఆయనతో తనకు గత 10 సంవత్సరాల కితం నుండి పరిచయం ఉందని, మణుగూరు లో ఆయనతో కలసి పని చేశానని గుర్తు చేశారు.అందరి సహకారం తో ఉత్పత్తి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం బెల్లంపల్లి ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ, మేనేజర్ గా కాసిపేట గని కి రెండు పర్యాయాలు పనిచేసి, కార్మికుల మన్ననలు పొందినారని అన్నారు. కార్మికులకు, యూనియన్ నాయకులను సమన్వయం చేస్తూ సమస్య వచ్చినప్పుడు చాకచక్యంగా వ్యవహరించగలిగినవారని అన్నారు.పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మినారాయణ మాట్లాడుతూ, భూశంకరయ్య ఎప్పుడు ఉద్యోగుల పక్షాన నిలబడి పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సతీష్, రక్షణ అధికారి నిఖిల్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ నాయకులు చిప్ప నర్సయ్య, బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్,మీనుగు లక్ష్మినారాయణ, పిట్, సేఫ్టీ కమిటీ సభ్యులు, ఐఎన్టియుసి యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణ్ దాస్, ఫిట్ కార్యదర్శి రవీందర్, టిబిజికేఎస్ నాయకులు బైరి శంకర్,చొల్లంగి శ్రీనివాస్, సి ఐ టి యు నాయకులు తిరుపతి,శ్రీధర్, ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ నాయకులు కనుకుల తిరుపతి, సుదర్శన్‌లు,గని సంక్షేమ అధికారి మీర్జా గౌస్,అండర్ మేనేజర్లు మూర్తి,సుమన్ రెడ్డి, హిమాలయ్, సర్వేయర్ ప్రభాకర్,ఖాన్,ఇంజనీర్ రామకృష్ణ,నాయకులు రాజేందర్, సురేష్, రవి, శ్రీహరి, ఈదునూరి బాపు,కన్నయ్య,అబ్దుల్, రమేష్,పిఓఏ ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్మెంట్ విడుదలకై విద్యార్థి సంఘం నిరసన

**స్వచ్ఛందంగా కళాశాలను బంద్ నిర్వహించిన యాజమాన్యాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పి డి ఎస్ యు రాష్ట్ర పిలుపు మేరకు విద్యార్థుల విద్య భవిష్యత్తు నిలబెట్టండి అనే నినాదంతో మంచిర్యాల జిల్లా అంబేద్కర్ చౌరస్తా వద్ద పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపిన పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం లోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుని అన్నారు. విద్యార్థులు పై చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి గురి చేయడం వల్ల విద్యార్థులు చదువులని మానేసే పరిస్థితి నెల కొన్నది. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేపట్టామని అన్నారు. మూడు రోజులపాటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపు ఇచ్చారు. ఈ బందులోని విద్యా సంస్థల యాజమాన్యాలు బంద్ నిర్వహించి స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణమే విద్యార్థులకు రావలసిన 7200 కోట్ల బకాయిలను విడుదల చేయా లని లేనియెడల సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్, అన్వేష్, సుమంత్, వైష్ణవి, రోజా, మేఘన విద్యార్థులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (03-07-2025)1_times of varha main (13-2).qxd 7/3/2025 6:47 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అక్రమంగా నిర్మించిన కార్పొరేటర్ ఇల్లు కూల్చివేత..!?

**అనుమతులు ఒకలా- నిర్మాణాలు మరోలా..**

**కాంగ్రెస్ నేత ఎం. యుగంధర్ రెడ్డి...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలానగర్ లోని వినాయ కనగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా అను మతులు ఒక విధముగా తీసుకుని మరో రకంగా అక్ర మంగా అదనంగా మూడు అక్రమ అంతస్తులను నిర్మించి అక్ర మాలకు పాల్పడ్డాడని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కారొ ్పరేషన్ ఆదాయానికి గండి కొట్టాడని పేర్కొన్నారు. బాలా నగర్ డివిజన్ ప్రజలకు ప్రథమ పౌరుడుగా ఉన్న కార్పొరేటర్ తన అక్రమ నిర్మాణంతో ఏవిధమైన సందేశాన్ని ఇవ్వదలిచాడో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశాడు. అక్రమంగా నిర్మించిన తన ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయొద్దని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయబడిందని పేర్కొన్నారు. ఇటీవలే కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిస్తే, ఆయన కార్పొరేటర్ అక్రమంగా నిర్మించిన అదనపు అంత స్తుల్లో నివాసం ఉంటున్న వ్యక్తులను ఖాళీ చేయడానికి వెకేషన్ నోటీసు ఇస్తూ, పోలీసు బందోబస్తుకు బాలానగర్ పోలీసులకు లేఖ రాయడం జరిగిందని చెప్పినట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ అక్ర మంగా నిర్మించిన భవనాన్ని సర్వశక్తులు ఉపయోగి ంచడం జరిగిందని పేర్కొన్నాడు. కూల్చి వేతకు కూకట్పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని, కోర్టులపై పూర్తిగా నమ్మకం ఉ ందని పేర్కొన్నారు...

# హోంగార్డులకు రెయిన్ కోట్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వర్షాకాలం ప్రారంభం కావడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హోంగార్డులకు రెయిన్ కోట్లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థలో హోంగార్డు అధికారులు ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వహణ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. వర్షకాలం సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రిపూట విధుల్లో, బందోబస్తు వంటి విధులను హోంగార్డులు కొనసాగించడానికి రెయిన్ కోట్స్ సహాయపడుతాయని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ హోం గార్డ్స్ కు రెయిన్ కోట్స్ అందరికి రెండు రోజులలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ హోం గార్డ్స్ వామన మూర్తి, హోం గార్డ్స్ పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మందమర్రి డివిజన్ కాసిపేట 1 ఇంక్లైన్ గని మేనేజర్ గా విధులు నిర్వర్తించి, మందమర్రి డివిజన్ రక్షణ అధికారిగా పదోన్నతితో వెళుతున్న భూ శంకరయ్య కి ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మేనేజర్ కాకుండా కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించే గొప్ప వ్యక్తి అని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ దాస్, ఫిట్ కార్యదర్శి రవీందర్, ఈదునూరి బాపు,సోగల కన్నయ్య, అట్ల శ్రీనివాస్, పైడిపల్లి శ్రీకాంత్, ఆడపు శ్రీకాంత్, తిరుపతి రెడ్డి ఫ్యాన్ ఆపరేటర్ రాజేశం, సంపత్, సంతోష్ పాండే, శ్రీకాంత్ కుమార్ ,రాజేష్ రోహిత్,బాల్క శీను,తిరుపతి,సర్దార్ శీను,అంజిరెడ్డి,అలీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం 'షీ' టీమ్

**మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మంచిర్యాల జిల్లా నస్పూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా షీ టీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ..డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీ టీమ్ ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు వాటి పరిణామాల గురించి వివరించారు. ఈవ్ టిజింగ్, టీ-సేఫ్ అప్లికేషన్ పోషణ యాక్ట్ సోషల్ మీడియా, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాల్లో అవగాహన కల్పించారు. మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల, సోషల్ మీడియా వల్ల నష్టాలు లాభాల పై అవగాహన కల్పించారు.ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆ ఫిర్యాదు పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ హైమ, ఉషారాణి, కానిస్టేబుల్స్ జ్యోతి, శ్రీలత,భరోసా సెంటర్ కో ఆర్డినటర్ విజయ, భరోసా సిబ్బంది, జిల్లా న్యాయ సేవ సమితి సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సేఫ్టీ పరికరాలపై సింగరేణి యాజమాన్యం చిన్నచూపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్ ఏరియాలో ఆరు నెలలకు ఒకసారి ఇవ్వవలసిన బూట్లు నాణ్యమైనవి ఇవ్వడం లేదని, వాటితో పాటు సాక్షులు ఇవ్వాల్సి ఉండగా అవి స్టాక్ లో లేవని, వస్తే ఇస్తామని చెబుతూ దాటవేయడం సరైన పద్ధతి కాదని శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బుధవారం ప్రకటనలో విమర్శించారు. గత ఎన్నికల్లో బాట బూట్లు ఇప్పిస్తామని చెప్పిన గుర్తింపు సంఘం ఇప్పటివరకు ఇప్పించలేదని, గనులపై ఏరియా స్థాయిలో జరుగుతున్న స్ట్రక్చరల్ మీటింగ్ లోను యాజమాన్యంలో అడుగుతున్నామని చెప్పడమే తప్ప సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా నాణ్యమైన బాట బూట్లు సాక్సులు, చేతి గ్లౌజులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో గుర్తింపు సంఘానికి భంగపాటు తప్పదన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

# పెట్రోలియం డిలర్స్ అధ్యక్షులుగా ప్రతాప్ గుప్తా...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్


జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ప్రతాప్ గుప్తా,ప్రధాన కార్యదర్శిగా పూర్ణ ప్రసాద్, కోశాదికారిగా విజయ్ కుమార్ స్వామి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండెళ్ల కాల పరిమితితో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం లమన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతాప్ గుప్తా ను ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని పెట్రోలియం డీలర్స్ లకు కృతజ్ఞతలు తెలిపారు.డీలర్స్ లకు ఏవైనా సమస్యలుంటే త్వరిత గతిన పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అధ్యక్షులు బసవేశ్వర రావు, లయన్ కొడాలి కిషోర్, లయన్ వై.శ్రీనివాస్ రావు,లయన్ పి. వెంకటేశ్వర రావు, లయన్ శ్రీదర్, లయన్ రవింధర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గోదాంలో రేషన్ బియ్యం గోల్మాల్...!

**గత నెలలో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ**

**జూన్ నెల దాటినంక ఈనెల రెండో తారీకు రేషన్ బియ్యం పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం లోని సివిల్ సప్లై గోదాం నుండి గత నెలలో మూడు నెలల బియ్యం పంపిణీ ఒక నెల రోజులు గడిచిన,ఇంకా డీలర్ల బియ్యం ఉన్నాయని సాగుతో ఈరోజు జూలై రెండో తారీకు అయిన ప్పటికీ ఉదయం 11 గంటల కు బియ్యం గోదాం నుండి సరాసరి బంకు వద్దకు రాగానే కొంతమంది విలేకరులు ఆ డీసీఎంను ఆపారు.ఎక్కడికి వెళ్తుంది అని డ్రైవర్ను అడగగా గోదాం సారు మాకు డీలర్లకు వేయాలని చెప్పడంతో మేము కాయి తాలు తీసుకొని వచ్చామన్నారు. ఈ డీసీఎం తుంగతుర్తి సివిల్ సప్లై కాంట్రాక్టుకు పెట్టిన డీ సీ ఎం, నెంబర్ ఏపీ 24 టి 1854 అనే నెంబర్లో రేషన్ బియ్యం కొన్ని దొడ్డివి,కొన్ని సన్నవి వేసు కొని వెళుతుండగా పోయిన నెలలో అయిపోయిన రేషన్ బియ్యం ఈ నెలలో ఎందుకు వెళ్తున్నాయని తుంగతుర్తి తాసిల్దార్ దయానందను వివరణ అడగగా వారు సివిల్ సప్లై అధికారులు ఫోన్ చేసి అడగగా వారు గత నెలలో డీలర్లకు రేషన్ బియ్యం పంపిన ఇంకా మిగిలినట్లుగా వాటిని పోయిన నెల 29 తంబు వేసుకున్నారు. అట్టిడీలర్లకు బియ్యం పంపిస్తున్నామని ఆ బియ్యం ఈ రోజున నాగారం మండలానికి 52 బస్తాలు 26 క్వింటాలు, మరొక చిట్టీలో 32 బస్తాలు 16 కింటాలు బియ్యం తీసుకువెళ్తున్నట్టు డ్రైవర్ చిట్టి ల ద్వారా బయటపడ్డది తక్షణమే ఈ రేషన్ బియ్యం పై సమగ్ర దర్యాప్తు చేసి వివరణ ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు. గోదాం ఇన్చార్జ్ వివరణ డీలర్లు జూన్ 29 న తంబ్ వేశారు అట్టి బియ్యాన్ని ఈరోజు 02 - 07 - 2025 డీసీఎం ద్వారా పంపిణీ చేశామని తెలియజేశారు.

# బీఆర్ఎస్‌లో చేరికలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**తప్పుడు ప్రచారాలు మానుకోండి**

**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దప్రోలు మస్తాన్**

**విలేకరుల సమావేశంలో ఖండించిన మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగల రామారావు, గ్రామ కాంగ్రెస్ కమిటీ**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నుంచి 20 కుటుంబాలు చేరినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాలను బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెద్దప్రోలు మస్తాన్ తీవ్రంగా ఖండించారు, బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు,కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు సిపిఐ నుంచి ముగ్గురు మొత్తం ఐదుగురు చేరడం జరిగిందని,కానీ స్థానిక నాయకులు కాంగ్రెస్ నుంచి 20 కుటుంబాలు చేరినట్లు తప్పుగా ప్రచారం చేస్తున్నారని దీనిని బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నమని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని పత్రికా ముఖంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామరావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు, వంగల వెంకటేశ్వర్లు,పెద్దప్రోలు తిరపతిరావు,వంగాల నాగయ్య,తాటికొండ కిరణ్, జంగం నాగులు,జిడుగు వేంకటేశ్వర్లు ఉన్నారు.

# నారాయణ పాఠశాలలో "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే సెలబ్రేషన్"

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఆర్మూర్



ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్ "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే" ని జరుపుకొన్నారు. ఈ వేడుకలో చిన్నారులందరు చక్కటి ఎరుపు రంగు దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపాల్ రజనీ కుమారి, కో-ఆర్డినేటర్ కల్పన వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని చిన్నప్పటి నుంచే చిన్నారులకు ఇటువంటివి కార్యక్రమాలు చేయించి వారికి బాగా అవగాహన అయ్యేవిధంగా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
03-07-2025


## అస్తవ్యస్తంగా అంతర్గత రోడ్ల వ్యవస్థ..!

# చినుకు పడితే చిత్తడే..!

### సిసి రోడ్లు లేక ప్రజలకు తప్పని ఇబ్బందులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





వర్షాకాలం వచ్చిందంటే చిన్న గుడూరు మండల వాసుల కష్టాలు వర్ణనాతీతం. వర్షం వచ్చినప్పుడల్లా బురద రోడ్లపై ప్రయాణం ఎలా సాగించాలని ఆందోళనలో ప్రజలున్నారు. ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా..? మా బతుకులు మారవా..? అంటూ అధికారులు, తమగోడును వెళ్లబోసు కుంటున్నారు. మండలంలోని పలు కాలనీలు వాన పడితే ప లు ప్రాంతాలు బురదమయం అవుతున్నాయి. ఎక్కడ చూసినా రోడ్లపై వరద నీరు నిలిచిపోతోంది. బిక్కు బిక్కుమంటూ ప్రజలు కాలం గడుపుతున్నారు. చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ కుంటలను తలపిస్తున్నాయని, వర్షం ఎక్కువగా పడితే ఇండ్ల ల్లోకి కూడా వస్తాయని ప్రజలు తెలియ జేస్తున్నారు. వర్షా కాలం వచ్చిందంటే చాలు చిన్న గూడూరు మండల కేంద్రం లోని రోడ్లన్నీ బురదమయంగా మారి నడవడానికే నరక ప్రాయంగా మారుతున్నాయి. మండల కేంద్రంలో సరైన అంత ర్గత రోడ్డు సౌకర్యం లేని కారణంగా మండల ప్రజలకు అవ స్థలు తప్పడం లేదు. మండల కేంద్రంలోని దాశరథి సెంటర్ నుంచి సరైన సి.సి రోడ్డు వసతి లేదు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కాలనీలలో డ్రెయినేజీలు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారుతుంది. రోడ్ల పైన నీరు నిలిచి ఉండడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నారు. సిసి రోడ్లకు కలగని మోక్షం.. పేరుకే మండలం కానీ సిసి రోడ్లకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా దాశరథి సెంటర్ నుంచి గ్రామ పంచాయతీ సెంటర్ వరకు అంతేకాకుండా గ్రామంలోని కొన్ని వార్డులలో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల అంతర్గత రోడ్లు,( డెయినేజీలు పూర్తిస్థాయిలో లేని కారణంగా బురదలోనే రాకపోకలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా బురద రోడ్లతో సహవాసం చేస్తున్నా తమ గోడును పట్టించు కోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఇం దుకోసం లక్షలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో అమ లు కావడం లేదని వాపోతున్నారు. వర్షాల కారణంగా చిన్న గూడూరు మండల కేంద్రంలో రోడ్లు తీవ్ర బురదమయంగా మారి కనీసం వాహనాలు కూడా పోలేని పరిస్థితు లు నెలకొం టున్నాయి. ఈ బాధలు తమకు ఎన్నాళ్లంటూ ఆవేదన చెందు తున్నారు. ఒకవైపు సిసి రోడ్ల సౌకర్యం లేక మరో వైపు వ్యాధు లతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతు న్నారు. కావున ఇకనైనా మండల పంచాయతీ అధికారులు స్పందించి పట్టణంలో సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పవన్‌కు జిల్లా యువజన క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బక్కూరి పవన్ కుమార్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు డివైస్ ఓ గా వ్యవహరించిన జక్కుల ముత్తన్న ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. అయితే ఆయన స్థానంలో 2023లో విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లను నియమించాలనే నిబంధనను అనుసరిస్తూ జిల్లా విద్యాశాఖ నిర్ధారణ మేరకు జిల్లా కలెక్టర్ పవన్ కుమార్ కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ నియమించారు. అయితే పవన్ కుమార్ ప్రస్తుతం జక్రాన్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు. ఈయన గతంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాణ కార్యదర్శి గాను వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి. విద్యాసాగర్ రెడ్డి, బి. మల్లేష్ గౌడ్, కోశాధికారి యం. రాజేందర్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, తుమ్మ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యువజన సమైక్య నాయకులు అరెస్టు



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

హైదరాబాదులో అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలోజరిగే అమెరికా రాయబార కార్యాలయం ముట్టడిలో భాగంగా చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. జిల్లా నాయకులు అబ్బూరి మహేష్, మండల నాయకులు కనపర్తి సత్యనారాయణ, వడ్డె కిషోర్, కాంపెల్లి రమేష్ అరెస్టు చేశారు. చింతకాని హెడ్ కానిస్టేబుల్ హర్ష, కానిస్టేబుల్ కిషోర్ కుమార్, రాములు పాల్గొన్నారు.

## ఒలేటి రమేష్‌కి నివాళులు..



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఒలేటి రమేష్‌కి నివాళులు అర్పించిన సామినేని రామారావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,అంబటి వెంకటేశ్వరరావు , రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్ ,కరస్పాండెంట్ బోడి పొడి కిరణ్, ఆలస్యం బసవయ్య ,అంబటి వెంకటి, అంబటి సత్య నారాయణ, నన్నక అప్పారావు, ఎల్లంపల్లి సతీష్,ఆలశ్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య, రౌతు అప్పారావు, కంభం శ్రీనివాసరావ, ఆలష్యంకృష్ణమూర్తి ,బైరు రామయ్య ,గంధం నాగార్జున, ఎరదేశి గోపాలరావు ,,టీచిర్రా లింగబాబు ,గుమ్మడి నవీన్, ఆవుల సతీష్ ,లింగం సైదులు, ఆవుల శ్రీను, మొదలైన వారు,పార్టీ సానుభూతి పరులు నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మొదటి రోజు డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల మూడు రోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలో గిరిరాజ్ కాలేజ్ , నిశిత, నలంద, గౌతమి, కేర్, కళాశాలలు బంద్ చేయించగా మరి కొన్ని కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం వలన పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఉంటున్నాయని, ఉన్నత చదువులకు పేద విద్యార్థులు దూరం అవుతున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ పథకన్నీ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు రీయంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనలో ఉ ందని, ఇంజనీరింగ్ కళాశాలల బి కేటగిరి సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని డోనేషన్స్ తీసుకునే కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు మనోజ్, హుస్సేన్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.


## నాగరాజుకు నివాళులర్పించిన జమ్ముల జితేందర్ రెడ్డి



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం వందనం గ్రామంలో సీపీఐ పార్టీ గ్రామ నాయకులు ఆవుల నాగరాజు అనారోగ్యంతో రాత్రి మృతి చెందినారు వారి పార్ధవదేహన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి సందర్శించి పార్టీ జెండా కప్పి పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోగుల ఆది, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు బోళ్ల మల్లేశ్వరరావు, అమర్లపూడి వెంకన్న, సిపిఐ గ్రామ నాయకులు ఆవుల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల సంఘం



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల రేషన్ డీలర్ల సంఘం తరఫున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకెళ్ల పాపారావు, పర్చగాని తిరుపతిరావు, బండి యాకుబ్, నాగేశ్వరరావు, కిలారు గోపీచంద్, ఎస్.కె యాకుబ్, రామకోటేశ్వరరావు,ఉప్పు గండ్ల నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ లో డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదుకు చెందిన 15 మంది వైద్యులతో పాటు చార్టర్డ్ అకౌంటెంట్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన లయన్స్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం వైద్యులు చేస్తున్న నిర్విరామ కృషి అభినందనీయమన్నారు. అనంతరం ప్రగతి నగర్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు ఎ. లింబాద్రి, పి. రాఘవేందర్, ప్రోగ్రాం చైర్మెన్ కరిపె రవీందర్, జిల్లా అదనపు కోశాధికారి పి. లక్ష్మీనారాయణ,రీజియన్ కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, రీజియన్ పీఆర్వో గంగాదాస్,ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ బి. తేజస్విని, డాక్టర్ బి. రాజేష్ పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు.



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండల ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు, నాగులవంచ గ్రామ నివాసి వ్యాపార ప్రముఖులు ఓలేటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందినారు. వారి భౌతిక కాయాన్ని చింతకాని మండల సందర్శించి నివాళులర్పించి సంతాప సానుభూతిని తెలియజేసినారు మరియు వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకట నారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు వెచ్చ మంగపతి రావు, ఎనిశెట్టి రాజేశ్వరరావు, మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎన్ శెట్టి వెంకట రాజ, కృష్ణారావు, తేలు కుంట్ల శంకర్రావు ,ఆత్మకూరు కృష్ణమూర్తి ,మైలవరపు రామలింగేశ్వర రావు, ఆత్మకూరి నాగేశ్వరరావు, ఇమ్మడిశెట్టి నారాయణరావు, కొత్త మాసు నారాయణరావు కొత్త మాస్ నరేష్, తేలు కుంట కృష్ణమూర్తి, కోన రాజేష్, తేలుకుంట్ల జనార్దన్ రావు తదితరులు ఉన్నారు.

## ఉరేసుకుని యువకుని ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్



సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన పల్లె మనోహర్ (18) అడ్లూరు ఎల్లారెడ్డి శివారులోని తన వ్యవసాయ భూమిలో కానుక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లచ్చగూడెం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ సమావేశం

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ గ్రామ కమిటీ వేయుటకు సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశం నకు జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ, మండల అధ్యక్షులుచిర్రా ఉపేందర్ పాల్గొని మాట్లా డుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వ ర్యంలో వర్గీకరణ కోరుకుంటున్న మాదిగల తో పాటు ఎస్సీ జాబితాలో ఉ న్నటువంటి ఇతర కులాలు 30 సంవత్సరాలు రాజీలేని సుదీర్ఘమైన పోరాటాలు నిర్వహించి అంతిమముగా ఎస్సీ వరీ ్గకరణను సాధించినమని తెలిపినారు. వర్గీకరణ కొరకుమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భ వించిన సమస్త ఎన్నో చేసి విజయాలు సాధించినదని ఆ యొక్క ఫలితాలు సమాజంలోని కుల, మత, వర్గాలకు అతీతంగా అందుతు న్నాయని తెలిపినారు .వర్గీకరణ సాధించుకున్న అనంతరము మరియు కేంద్ర ప్రభుత్వము మాది గలను గుర్తించి మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇచ్చిన తరువాత మొట్ట మొదటి సారిగా ఆవిర్భవ దినోత్సవం జరుగుతున్నది .కాబట్టి ఈ యొక్క ఆవిర్భావ దినోత్సవం పండగ వాతావరణం నెలకొనేలా నిర్వహించాలని తెలిపినారు.అనంతరం లచ్చగూడెం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది .అధ్యక్షులు: బచ్చలకూరి ఉపేందర్ మాదిగ అధికార ప్రతినిధి: జలాది జయరాజు మాదిగ ఉపాధ్యక్షులు: తాటికొండ అగార్కర్ మాదిగ ప్రధాన కార్యదర్శి: మంద చరణ్ మాదిగ ప్రచార కార్యదర్శి: అద్దంకి రామారావు మాదిగ కార్యదర్శి: కొమ్ము రంజిత్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా పల్లె పోగు చిన్నకృష్ణ, కొమ్ము సురేష్,అద్దంకి రమేష్,తుంగ శ్రీను, బచ్చలకూరి మురళిమాదిగ లను అలాగే గౌరవఅధ్యక్షులుగా: కొమ్ము వెంకటేశ్వర్లు, తుంగ ఆదాం, కర్రీ రవి, తుంగ నవీన్ లను ఎన్నుకోవడం జరిగినది .



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
03-07-2025


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**
**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**
**సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా



సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్



వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..

**ముఖ్య అతిథి తహసీల్దార్ రేణుక చౌహాన్**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ముఖ్య అతిథిగా తహసీల్దార్ రేణుక చౌహాన్ హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గాంధారి మండల కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను తహసీల్దార్ రేణుక చౌహాన్ పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వర త్వరగా నిర్మించి లబ్ధి పొందాలని తాసిల్దార్ రేణుక చౌహాన్ సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసి తూర్పు రాజులు, మాజీ సర్పంచ్ సంజీవులు, సయ్యద్ హైమద్, సంఘని బాలయ్య,సంఘని బాబా,లైని రమేష్,సాయిలు,అల్తాఫ్, గోపాల్,ఈశ్వర్ గౌడ్,ఎస్ డి మదర్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మారో నంగరా జాగో లబనా

**జులై 21న "ఛలో ఢిల్లీ"కి లాభానా**
**సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ పిలుపు...**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

"మారో నంగరా జాగో లబనా నినాదం"తో లబనా సమాజ్, తమ సామాజిక వర్గానికి సంబంధించిన కీలకమైన బిల్లు సాధన కోసం "ఛలో ఢిల్లీ" కార్యక్రమానికి రావాలని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జులై 21, 2025న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు లబనా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, 2023 ఫిబ్రవరి 28న "మథుర లబనా/కయితీ లంబాడ" బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేసి చట్టబద్ధత కల్పించాలన్నది లబనా సమాజ్ ప్రధాన డిమాండ్ అని ఆయన అన్నారు.ఈ ఉద్యమానికి పలువురు రాజకీయ నాయకుల నుంచి మద్దతు లభిస్తున్నట్లు తాన్ సింగ్ నాయక్ వెల్లడించారు. ఇటీవల, జూన్ 28, 2025న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కలిసినప్పుడు, ఆయన సానుకూలంగా స్పందించి, జులై 21న ఢిల్లీకి వస్తే అందరినీ కలుపుతానని హామీ ఇచ్చారని తెలిపారు.ఆదిలాబాద్ ఎంపీ నగేష్, మహారాజ్ రాంసింగ్ గారితో మాట్లాడినప్పుడు, వారు కూడా ఢిల్లీ రావాలని సూచించినట్లు



తాన్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. అలాగే, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కూడా ఈ విషయమై సాను కూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు. ఈ క్రమంలోనే, రాష్ట్ర మరియు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను కూడా కలవ నున్నట్లు తెలిపారు.ఈ "ఛలో ఢిల్లీ" కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని లబనా సమాజానికి పిలుపు నిచ్చారు. ముఖ్యంగా, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామా బాద్, సంగారెడ్డి జిల్లాల నుండి మహా రాజ్‌లు, నాయకులు, నాయాక్‌లు, కారో బార్‌లు, యువకులు, మరియు వివిధ మండలాల నాయకులు తరలిరావాలని కోరారు.ఢిల్లీ వెళ్లే వారు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డు వివరాలతో పాటు పేర్లు అందిస్తే రైలు టికెట్లు బుక్ చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లబనా సమాజ్ భవిష్యత్తుకు ఎంతో కీలకమని, అందరూ ఐక్యంగా ముందుకు రావాలని తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.

# రోటరీ క్లబ్ లో డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా సత్కారం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ లో బుధవారం రోజు డాక్టర్ దినోత్సవం సందర్భంగా సత్కారం చేశారని ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన చేసిన సేవ, గుర్తింపు లభించడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు


# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పారిశుద్ధ్య కార్మికురాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో భారీ వర్షం కారణంగా పూరి గుడిసె కూలిపోయిన గాంధారి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు బాస లలితకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె అభ్యర్థించారు.స్థానిక ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న లలిత, తన కోడలి పేరుపై ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా, మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఆమెకు ఇల్లు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి కురిసిన వర్షానికి పూరి గుడిసె కూలిపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని ఆమె వాపోయారు.ఈ విషయంపై అధికారులు, నాయకులు స్పందించి తక్షణమే తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలను అందించిన మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరానికి అభ్యసన పుస్తకాలను మండల విద్యా శాఖాధికారి పి. నాగేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం నాడు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది, సి.ఆర్.పి లు, పాల్గొనడం జరిగింది.

# మా యూరియా కోటా మాకివ్వండి

(మొదటి పేజీ తరువాయి)..

తన లేఖల్లో వివరించారు. ఇందులో ముఖ్యంగా దిగుమతి(ఇంపోర్ట్) రూపంలో రావాల్సిన యూరియాలో 0.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా కేవలం 0.13 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందిందని, మే లో 1.11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా కేవలం 0.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందిందని, జూన్ లో 1.08 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా కేవలం 0.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందినట్లు మంత్రి తుమ్మల వివరించారు.యూరియా వినియోగం ఎక్కువ వానాకాలంలో సీజన్ లో పంటలకు యూరియా వినియోగం అధికంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రస్తుత జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో యూరియా అందకపోతే రైతుల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు.

# కనుల పండుగగా కోదండ రాముని దేవాలయ వార్షికోత్సవం



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

తిమ్మినేనిపాలెం గ్రామంలో కోదండ రాముని దేవాలయం 8వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి, హర్షవర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి బుచ్చిబాబు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,తుల్లూరు ఫరీద్ బాబు, కూచిపూడి సురేష్, మునగాల హనుమంతరావు, గ్రామ పెద్దలు ఆళ్ళ శ్రీనివాసరావు, బద్రి కాశి,నరేష్ బాబు, షేక్ అబ్దుల్ నబీ, భజన బృందం చెరుకూరి రాజ్య లక్ష్మి,లీలావతి, దమ్మాలపాటి రమ,శివకుమారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని పారిశుద్ధ్యం, మొక్కల పెంపకంపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి




గాంధారి మండల కేంద్రంలోని కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.దోమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని, నీరు నిల్వ ఉన్న చోట్ల ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ స్టాక్ ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అవసరమైతే గ్రామాల్లో హెల్త్ క్యాంపులు కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలని, కమ్యూనిటీ సోక్ పిట్‌లు లేదా జనరల్ సోక్ పిట్‌లను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ తో పాటు ఎంపీవో లక్ష్మీ నారాయణ, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
03-07-2025


# ఆర్యవైశ్యుల్లోని రాజకీయ నాయకులు ఎవరో స్పష్టత ఇవ్వాలి



## ఓటమి భయంతోనే మతి లేని మాటలు మాట్లాడుతున్నాడు

## ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

## పట్టణ ఆర్యవైశ్య సంఘ అభ్యర్థి ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాజకీయ నాయకులూగా ఉంటున్న వారు ఆర్యవైశ్య సంఘాల్లో ఎందుకు వస్తున్నారు అనే విషయంపై ప్రత్యర్థి అభ్యర్థి అయిన పురుషోత్తం గుప్తా స్పష్టతను ఇవ్వాలని అధ్యక్ష అభ్యర్థి ధన్పాల్ శ్రీనివాస్ సవాల్ చేశారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం ఎన్నికల సందర్భంగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిండని మండిపడ్డారు.తను గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పూయాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాజకీయ నాయకులు సంఘం ఎలక్షన్లలోకి ఎందుకు వస్తున్నారు..? వారికి ఎందుకు గులగుల..? వారికి ఫ్యూచర్ ఉండదు అనే అనవసరమైన ప్రసంగం చేయడం ఆయనకు ఓటమి భయం పట్టుకొని మతి తప్పి గతి లేని మాటలు మాట్లాడుతున్నట్లు అర్థం ఐతుందన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా మన వైశ్య కమ్యూనిటీలో రాజకీయాలలో ఉన్నది ఇద్దరే ఇద్దరు డైనమిక్ లీడర్స్ లో ఒకరు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, మరొకరు బిగాల గణేష్ గుప్తా అని వీరిలో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్యవైశ్య సమాజం ఇప్పుడిప్పుడే రాజకీయంగా చైతన్యం అవుతుంటే అది చూసి ఓర్వలేక యావత్ మన ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచే మాటలు మాట్లాడటం తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయన తక్షణమే ఈ మాటలను వెనక్కి తీసుకోవడమే కాకుండా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రానున్న ఎలక్షన్ లో ఆర్యావైశ్య సోదరసోదరీమణులు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. గతంలో జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలలో భాగంగా జిల్లా స్థాయిలో ఒక కోటి రూపాయల విద్యానిధిని సమకూర్చలేని మీరు ఇప్పుడు పట్టణ స్థాయిలో రెండు కోట్ల రూపాయల అభయ నిధిని ఎలా సమకూరుస్తారని ప్రశ్నించారు. దానికి ముందు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆర్యవైశ్య పట్టణ సంఘంనికి ఒక ఘనమైన చరిత్ర ఉందని, ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ఫ్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్ లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. తమ ఫ్యానల్ సంఘ బాధ్యతలు స్వీకరిస్తే ప్రధానంగా పెట్టుకున్న లక్ష్యాలను ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా అర్హులైన పేద వైశ్యులకు రూ.10 లక్షల యాక్సిడెంట్ బీమా, ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ, ప్రస్తుతం 50 మందికి ఇస్తున్న రూ. 500ల పెన్షన్ను అర్హులైన పేద ఆర్యవైశ్యులందరికీ అందెల కృషి చేస్తాం. ప్రతి సంవత్సరము అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలలో నుంచి 50 మంది విద్యార్థులను చదివించడం, పేద ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఎవరైనా స్వర్గస్తులైనప్పుడు అంత్యక్రియలను నిర్వహించుటకు ఆర్థిక సహాయాన్ని అందించడం. సొంత స్థలం కలిగి ఉన్నటువంటి అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఇంటి నిర్మాణ కోసం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని మాట ఇచ్చారు. అయితే ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని, సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుంచి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ లో పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారి పని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకు, సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ఫ్యానల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా, ప్యానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జగన్నాథ రథయాత్ర బయలుదేరి వెళ్లిన బాన్సువాడ ఇస్కాన్ బృందం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమం లో బుధవారం నాడు బాన్సువాడ నుండి బాన్సువాడ ఇస్కాన్ బృందం ,హరే కృష్ణ బృందం, వెంకట దాస్ ప్రభుజికి ఆధ్వర్యంలో నలభై మంది భక్తులు బాన్సువాడ నుండి కామారెడ్డి పట్టణానికి బయలుదేరి వెళ్లారు. పూరిలో జగన్నాథ రథోత్సవాలు భాగంగా కామారెడ్డి పట్టణంలో బుధవారం నాడు ఎంతో వైభవంగా అంగ రంగ వైభవంగా నిర్వహించే కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉన్నని బాన్సువాడ ఇస్కాన్ బృందం ప్రతినిధులు, పేర్కొన్నారు.

# ఉత్తమ విద్యార్థికి సన్మానం ప్రశంస పత్రం, గోల్డ్ మెడల్, అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సికింద్రాబాద్ లోని కంటోన్మెంట్ జోన్ స్ఫూర్తి స్కూల్లో బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డిదంపతుల కుమారుడు మాస్టర్ పెద్ద పట్లోళ్లనిశాంత్ రెడ్డి (ఎన్ ఐ ఎం హెచ్ స్పెషల్ కేర్ స్కూల్ )లోపదవ తరగతి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడైఅత్యధిక మార్పులు సాధించి కంటోన్మెంట్ డివిజన్లో ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది.తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించి నందుకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ జోన్ ఎండి సి.వి. ప్రతాప్ గారి చేతుల మీదుగా మెడల్ నుఅందుకున్నారు.. ఈ సందర్భంగా తమ కుమారుడు డివిజన్ టాపర్ తో పాటు మెడల్ తో మొదటి బహుమతిని సాధించడం పట్ల బాన్సువాడ మండలం బోర్లం గ్రామ మాజీఎంపీటీసీ పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అందరి ఆశీర్వాదంతో తమ కుమారుడు ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ట్రాక్టర్ కేజీవిల్ చక్రాలతో రోడ్లపై వెళితే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండలంలోని గ్రామాల్లో ట్రాక్టర్ కేజీవిల్ చక్రాలు పెట్టుకుని రోడ్లపై నడపకూడదని సదాశివ నగర్ ఎస్సై రంజిత్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ట్రాక్టర్ యజమానులతో, యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పనుల నిమిత్తం కేజీవీలుతో రోడ్లపై వెళుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని అలా నడిపితే ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ప్రత్యేక చొరవతో వైద్య శిబిరం ఏర్పాటు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుండగా..విషయం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దృష్టికి రాగానే వెంటనే ప్రత్యేక వైద్య బృందాన్ని పంపించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించారు. వైద్య బృందం అనారోగ్యానికి గురైన వారికి పరీక్షలు చేసి, వైద్యం అందించి, మెడిసిన్ అందజేశారు.కొందరి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది.పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని ఎమ్మెల్యే అధికారులనుఆదేశించారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రజలకు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్థులు ధన్యవాదాలుతెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,గోరు వెచ్చని నీటిని త్రాగాలని, సాధ్యమైనంత వరకు వేడిగాఉన్నఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు సంభవిస్తాయని,దోమలకు ఆవాసయోగ్యమైన మురుగు నీరు ఇంటి చుట్టు ప్రక్కలా నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

# ఎరువుల వాడకంపై రాష్ట్ర స్థాయి సదస్సు..

## హాజరైన ఆల్ ఇండియా రైతు సమైక్య సిఫా అధ్యక్షులు చెంగల్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ లో ఇఫ్కో ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ హోటల్లో నానో, యూరియా. కాంప్లెక్స్ ఎరువుల వాడకం గురించి రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆల్ ఇండియా రైతు సమాఖ్య సిఫా అధ్యక్షులు చెంగల్ రెడ్డి , రాష్ట్ర ఇఫ్కో మేనేజర్ కృపా శంకర్ శాస్త్రవేత్తలతో కలిసి పాల్గొన్న తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కమ్మ సత్యనారాయణ. ఈ సమావేశంలో నానో, యూరియా, కాంప్లెక్స్ ఎరువుల వాడకం ఏ మోతాదులో వాడాలని సూచించారు. చాలామంది రైతులు పోటీపడి నత్రజని, కాంప్లెక్స్ ఎరువుల వైపు దృష్టి పెడుతున్నారని చెంగల్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచన మేరకు ఎరువులను వాడితే, భూసారం తగ్గదని, చెంగల్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. జిలుగు, పెసర వంటి విత్తనాలు చల్లుతే భూసారం పెరిగి, అధిక దిగుబడులు సాధించవచ్చు నని. చెంగల్ రెడ్డి సూచించారు.. ఎరువుల వాడకంపై ప్రతి ఒక్క రైతుకు అవగాహన ఉండాలని ఆయన సూచించారు.



# ఘనంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు షేక్ సత్తార్ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త,- కూకట్ పల్లి

కేపీహెచ్ బి కాలనీ 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సత్తార్ పుట్టినరోజు వేడుకలు కేపీహెచ్ బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. షేక్ సత్తార్ పుట్టినరోజు వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతోపాటు, వివిధ సంఘాల నాయకులు, అసోసియేషన్ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీలకతీతంగా, మతాలకతీతంగా, వర్గాలకతీతంగా వచ్చి వారిని శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన కొంతమంది మిత్రులు మాట్లాడుతూ షేక్ సత్తార్ మంచికి మారుపేరని, ఎవరు ఆపదల్లో వున్నా నేనున్నానంటూ వెంటనే వచ్చి వారిని ఆదుకుంటారని, పేరుకి అతను ముస్లిం అయినా ఒక ముస్లిం లాగా వ్యవహరించరని అందరితో కలిసి మెలిసి ఆప్యాయతో ఆత్మీయంగా ఉంటూ ప్రజలకు సేవ చేసే స్వభావం కలిగిన వారని కొనియాడారు...

# వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో రోడ్డు పైన వరదనీరు చేరి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సమస్యను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు మీద నిలిచిన వర్షం నీరును వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఇప్పటికే సీసీ రోడ్డు మంజూరై ఉంది కాబట్టి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు...



# ఎస్టిపి ప్లాంట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని నూతనంగా నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులను పర్యవేక్షించారు.. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యపై కోర్టు అసోసియేషన్ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా సూచించారు .. ఈ నేపథ్యంలో అధికారులు ఎస్టిపి ప్లాంట్ వద్ద సబ్ స్టేషన్ కొరకు స్థల అనుమతుల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కోరగా పరిశీలించి కచ్చితంగా అందిస్తామని తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ .టి. పి ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని మురుగునీటి సమస్యకు పరిష్కారమయి అలాగే దోమల బెడద కూడా తగ్గుతుందని.. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో కుకట్ పల్లి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని.. ఇందులో భాగంగానే అవి పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు.. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులున్నారు.

# అర్వపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఇ.సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన ఇ సైదులు సూర్యా పేట నుండి అర్వపల్లి కి బదిలీపై వచ్చారు. గతంలో అర్వపల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన చింతకాయల బాలకృష్ణ నల్గొండ విఆర్కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, గంజాయి నివారణ, అక్రమ ఇసుక రవాణా, వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సం దర్భంగా నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
03-07-2025


# సర్కారీ దవాఖానాల్లో కార్పొరేట్ వైద్యం



## త్వరలో అందుబాటులోకి 25 ప్రభుత్వ ఆసుపత్రులు

## ప్రైవేట్ వైద్యులు ఏడాదిలో నెలరోజులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేయాలి

## విదేశాల్లో ఉండే వైద్యులు తెలంగాణకు వచ్చినప్పుడు నిమ్స్‌లాంటి ఆసుపత్రుల్లో సేవలు అందించాలి

## అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి

## బంజారాహిల్స్‌లో ఏఐజి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

విద్య, వైద్యానికే తమ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య ఇస్తోందని, ఆసుపత్రులపై పేదలకున్న అభిప్రాయం మారేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు డాక్టర్లకు సిఎం పిలుపునిచ్చారు. మీకు ఇష్టం వచ్చిన ప్రభుత్వ ఆ సుపత్రిని ఎంచుకొని నెలరోజుల పాటు పని చేయాలని నిమ్స్, ఉస్మానియాలో పని చేస్తే చాలా అనుభవం వస్తుందని సిఎం రేవంత్ సూచించారు. విదేశాల్లో ఉండే వైద్యులు అ ప్పుడప్పుడు హైదరాబాద్ వస్తున్నారని, వా రు నిమ్స్ లాంటి ఆసుపత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నామని, త్వరలో 25 ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని సిఎం తెలిపారు. నిమ్స్‌లో అదనపు బ్లాక్, ఎల్‌బినగర్, సనత్‌నగర్‌లో ఆసుపత్రులు నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రిని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాబోయే వందేళ్లలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలన్న దానిపై 'తెలంగాణ రైజింగ్ -2024' అనే విజన్ డాక్యుమెంట్ ను తయారు చేస్తోందని, ఇందులో హెల్త్ టూరిజంకు ప్రాధాన్యత ఉండబోతుందని సిఎం రేవంత్ చెప్పారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11,500 కోట్లు, రూ.21,500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని సిఎం రేవంత్ చెప్పారు.

### హెల్త్ టూరిజంపై ఫోకస్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా ఉండేలా హెల్త్ డిపార్ట్‌మెంట్ ను, హెల్త్ టూరిజంను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని సిఎం చెప్పారు. అందులో భాగంగానే క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడును తెలంగాణ స్టేట్ క్యాన్సర్ అడ్వైయిజర్‌గా నియమించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళలే ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని అందువల్ల వ్యాధి బారిన పడిన తర్వాత ఖర్చు చేసే కంటే వ్యాధి బారిన పడకముందే తీసుకోవాల్సిన చర్యలపై రీసెర్చ్ అవసరం ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో వైద్య ఖర్చులు భారంగా మారాయని అందుకే తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చులను రూ. 10 లక్షలకు పెంచామన్నారు. ఈ 18 నెలల కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1,400 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు.

### మహిళా సంఘాల సభ్యులకు హెల్త్ ప్రొఫైల్స్

రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయాలన్న ఉద్దేశంలో తాము ఉన్నామని సిఎం చెప్పారు. వారికి వ్యక్తిగతంగా యూనిక్ ఐడీతో గుర్తింపు కార్డు ఇచ్చి వారి హెల్త్ ప్రొఫైల్ కార్డు రూపొందిస్తున్నామని ఈ కార్డులో వారి కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ నిక్షిప్తం చేస్తామని సిఎం చెప్పారు. గతంలో ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ ఉండేదని, అది పోయి స్పెషలిస్టు వ్యవస్థ వచ్చిందని, దీంతో రోగులకు వైద్యులకు మధ్య కేవలం లావాదేవీల వ్యవస్థగా మారిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. దీనిని బ్రేక్ చేయాలని, హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సిఐఐ గణాంకాల ప్రకారం సంవత్సరంలో 2 లక్షల 20 వేల మంది విదేశాల నుంచి రోగులు వచ్చి హైదరాబాద్ లో వైద్యం చేయించుకుంటున్నారని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఇంకా రావాలని రోగులు ఆసక్తి చూపుతున్నా హైదరాబాద్‌కు నేరుగా ఫ్లైట్ కనెక్టివిటి లేకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు. ఈ పరిస్థితిపై కేంద్రంతో తాను మాట్లాడి భవిష్యత్‌లో కనెక్టివిటీ పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జనని మిత్ర యాప్ పేద రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా మన నగరం గొప్పతనం చాటి చెప్పామని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

### డా.నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలి

ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని, ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హుడని ఆయన అన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని సిఎం రేవంత్ తెలిపారు. 66 దేశాల నుంచి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు రావడం మనకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

# మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నాడు వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో సూర్యకాంత్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతమైన మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది, తదితరులున్నారు.

# బాన్సువాడ ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద భీమా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన బైరి సుధాకర్ గౌడ్ బుధవారం నాడు 71 మంది సభ్యులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌజన్యంతో ఒక్కొక్కరికి 559 ప్రీమియంతో పది లక్షల వరకు ప్రమాద భీమా చేయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంట చంద్ర శేఖర్ తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.




# అయినవారి కోసం ఆర్తనాదాలు

## పాశమైలారం సిగాచి పరిశ్రమ వద్ద హృదయ విదారక దృశ్యాలు

## 40కి చేరిన మృతుల సంఖ్య ఇంకా ఆచూకీ దొరకని 11మంది

## శిథిలాల నుంచి మరో రెండు మృతదేహాల వెలికితీత

## క్షతగాత్రుల్లో మరో ఐదుగురి పరిస్థితి విషమం

## ప్రమాదఘటనపై నిగ్గుతేల్చేందుకు నిపుణుల కమిటీ

## కట్టలు తెంచుకున్న బాధితుల ఆగ్రహం

## మంత్రి దామోదర రాజనరసింహ వాహనాన్ని అడ్డుకున్న బాధితులు

## మా వాళ్లను చూపించండి.. లేదా మృతదేహాలనైనా అప్పగించండి

## 'పాశమైలారం' బాధిత కుటుంబాల ఆక్రోశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



'మా వాళ్లు ఎక్కడున్నారు ఇంకా ఎన్నిరోజులు తిరగాలి ఎంతమందిని కలవాలి' అంటూ పాశమైలారం లోని సిచాచీ కంపెనీ బాధిత కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. వారి కన్నీళ్ల మాటున దాగి ఉన్న ఆగ్రహం కట్టలు తెగుతోంది. ఓపిక నశించిపోతోంది. 'మా వాళ్లనైనా చూపండి శవాలనైనా ఇవ్వండి' అని ఆవేదనాభరితంగా అడుగుతున్నారు. ఫార్మా కంపెనీలో జరిగిన పేలుడు అనంతర పరిణామాలు అనేక కుటుంబాల్లో కల్లోలాన్ని నింపింది. రక్తం, ఇతర నమూనాలు ఇచ్చినప్పటికీ తమ వారి ఆచూకీ గురించి చెప్పడం లేదన్నది బాధితుల ఆవేదన. అంతేకాకుండా తమను కంపెనీ లోపలికి వెళ్లనివ్వడం లేదన్నది ఆక్రందన. పోలీస్‌లు అడ్డుకోవడంతో తమ బాధను వెళ్లగక్కేందుకు బాధితులకు వేరే దారి కనిపించడం లేదు. బుధవారం తొలుత కంపెనీ వైస్ ఛైర్మన్ చిదంబరనాథన్‌ను బాధితులు అడ్డుకున్నారు. అయన నచ్చజెప్పడం, పోలీస్‌లు సర్దిజెప్పడంతో బాధితులు పక్కకు జరిగారు. ఆ తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వాహనానికి అడ్డుపడ్డారు. మూడు రోజులుగా మంత్రి స్వయం గా సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులతో నేరుగా మాట్లా డి, వారికి నచ్చజెపుతున్నారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ, వారి వైద్యాన్ని తెలుసుకుంటున్నారు. తానే ఒక నోట్‌బుక్ పెట్టుకుని, దానిలో రాసుకుంటూ, తక్షణ సాయాన్ని అక్కడికక్కడే బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ద్వారా అందజేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు దఫాలుగా మంత్రి కంపెనీ వద్దకు వెళ్తున్నారు. ఇంకా సహాయక చర్యల గురించి అధికారులతో చర్చిస్తున్నారు. అటు సిఎంకు ఎప్పటికప్పుడు నివేదిస్తున్నారు. అయినప్పటికీ తమ వారి ఆచూకీ లేకపోవడంతో ఫ్యాక్టరీ వద్ద బాధితులు మంత్రిని అడ్డగించారు. మరోసారి ఆయన బాధితులకు సర్దిజెప్పారు. సాయంత్రం సమయంలో బాధితులు మరోసారి ఆగ్రహం వెళ్లగక్కారు. తమ వారెక్కడ? అని ప్రశ్నించారు. కంపెనీ వద్ద ధర్నాకు దిగారు. ఇక ఆస్పత్రిలో కూడా బాధితులు ప్రశ్నిస్తున్నారు. తమ వారి కోసం ఆరాటపడుతున్నారు. జిల్లా, రాష్ట్ర యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసినప్పటికీ ఆచూకీ లేని 16 మంది వ్యక్తుల విషయంలో సమాధానం లభించడం లేదు. అధికారులకు కూడా ఏం చెప్పాలో తెలియడం లేదు. ఇంకా శిథిలాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు శిథిలాల కింద ఎవరైనా ఉన్నారేమేనని వెతుకుతున్నాయి. తమకు ప్రమాదం పొంచి ఉన్నా%ౌ%తగిన జాగ్రత్తలతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు జల్లెడ పడుతున్నాయి. శిథిలాల నుంచి కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాలు దొరికే అవకాశం ఉండడంతో, సిబ్బందికి తగిన పాలిథిన్ బ్యాగులను ఇచ్చి పంపుతున్నారు. అయినా..అయిన వారి జాడ కోసం%ౌ%బాధితుల ఎదురుచూపులు..కనీసం అవయవాలైనా దొరుకుతాయేమోనని యంత్రాం గం వెతుకులాట. కంట్రోల్ రూం ఏర్పాటుబాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించేందుకు సంగారెడ్డి కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని డిఆర్‌ఓ పద్మజారాణి తెలిపారు. ఎవరైనా 08455276155 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. మంళవారం ఈ నెంబర్‌కు 26 ఫోన్‌కాల్స్, బుధవారం 30 వరకు ఫోన్‌లు వచ్చాయని అన్నారు. క్షతగాత్రుల వివరాలను ఫోన్ చేసిన అడిన వారికి అందించామని చెప్పారు.

# కామారెడ్డిలో ఘనంగా జగన్నాథ్ పూరి రథయాత్ర..

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున జగన్నాథ్ పూరి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా శ్రీ జగన్నాథ్ స్వామి, బలభద్ర స్వామి మరియు సుభద్రాదేవి విగ్రహాలతో జిల్లా కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నేరల్ తండా గ్రామ మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, కానిస్టేబుల్ మంజా జైపాల్, పర్షియా, బిచ్చం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. పట్టణ వీధుల గుండా సాగిన ఈ రథయాత్రకు భక్తుల నుండి విశేష స్పందన లభించింది. జై జగన్నాథ్ నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి.

# పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ జహీరాబాధ్ పార్లమెంట్ ఇంచార్జి గా నియమించిన తర్వాత మొట్ట మొదటి సారిగా బాన్స్వాడ నియోజకవర్గ నికి విచ్చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి , మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ ను, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ కి బాన్స్వాడ పట్టణం లోని మార్కెట్ కమిటీ ఆఫీస్ లో బుధవారం నాడు ( ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం) బాన్స్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్ ,టౌన్ అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో కామారెడ్డి బ్లాక్ అధ్యక్షులు గూడెం శ్రీను, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ భాస్కర్, మాజీ ఏఎంసి చైర్మన్ పాత బాలకృష్ణ, మత్స్య కార అధ్యక్షులు సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు భానుగౌడ్, యూత్ నాయకులు యూనుస్, వెంకట్ రెడ్డి, బాడీశ్రీనూ, రమేష్, రవీందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఈశ్వర్, రవికిరణ్,సోహెయల్, తదితరులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ దారిని మళ్ళించాలని గ్రామస్తుల వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామ సమీపంలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ దారిని మళ్లించాలని బుధవారం పేరబోయిన గూడెం గ్రామస్తులు డిప్యూటీ తాహసిల్దార్ షాహిని బేగం కి మరియు ఎస్ఐ ఐలయ్య లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ లకు సంబంధించిన ట్రాక్టర్లు ఒకేదారి గుండా వెళుతున్నందున అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు. జాజిరెడ్డిగూడెం ఇసుక రీచ్ కి ప్రత్యేకమైన దారి ఉన్నప్పటికీ అక్కడి అధికారులు దానిని ఉపయోగించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామం నుండి పిల్లలను పాఠశాలకు పంపించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ధర్నాలు రాస్తా రోకో లు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండమల్ల బిక్షం పేరబోయిన ఉప్పలయ్య దొడ్డి రాములు వెంకన్న లింగయ్య సోమయ్య సైదులు తదితరులు ఉన్నారు.

# తగ్గనున్న జిఎస్‌టి భారం?

న్యూఢిల్లీ: మధ్యతరగతి ప్రజలకు శుభవార్త, మధ్యతరగతి, అల్పాదయవర్గాలవారు ఎక్కువగా వినియోగించే వస్తువులు, ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. జీఎస్టీ విధానాన్ని మరింత సరళతరం చేసే లక్ష్యంతో 12శాతం జిఎస్టీస్లాబ్‌లో ఉన్నవస్తువుల్లో కొన్నింటిపై పన్ను పూర్తిగా తొలగించడం, 5శాతానికి తగ్గించాలని కేంద్రం ఆలోచిస్తోంది. మధ్యతరగతి, బలహీన వర్గాల వారు ఎక్కువగా ఉపయోగించే వస్తువులపైనే దృష్టి పెట్టా రు. పన్నుతగ్గనున్న వస్తువులలో టూత్‌పేస్ట్, టూత్‌పౌడర్, గొడుగులు, కుట్టుమిషన్లు, ప్రెషర్ కుక్కర్లు, వంట పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం గల వాషింగ్ మిషీన్లు, సైకిళ్లు, 1000 రూపాయలకన్నా ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ వస్తువులు, 500 నుంచి 1000 రూపాయలలోపు ధరఉంటే చెప్పులు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణా లు, వంటి చాలా వస్తువులు ఉన్నాయి. ఈ చర్య వల్ల ప్రభుత్వం పై రూ.40 వేలకోట్ల నుంచి 50 వేల కోట్ల భారం పడుతుంది. అయితే ఈ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వస్తు వినియోగం పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు వచ్చింది. దీనివల్ల తక్కువ ధరలు అమ్మకాలు పెరుగుతాయని, చివరికి పన్ను బేస్, దీర్ఘకాలిక జీఎస్టీ వసూళ్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది.కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ మధ్య ఓ ఇంటర్ వ్యూలో జీఎస్టీ రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన ఉందని సూచనప్రాయంగా తెలిపారు.